
# నవభూమి వరంగల్

అనుబంధం

08 మార్చి ,2025 శనివారం పేజిలు:5

www.epaper.navabhoomi.in

## సైబర్ మోసాలపై బ్యాంకర్లు
# అవగాహన కల్పించాలి






**మహబూబాబాద్ టౌన్ మార్చ్ నవభూమి:** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో బ్యాంకర్లతో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ తిరుపతి రావు మాట్లాడుతూ, బ్యాంకర్లు తమ ఖాతాదారులకు సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని, బ్యాంక్ ఖాతాల పాస్‌వర్డ్లు, %యూ%లు ఎవరితోనూ పంచుకోవద్దని ఖాతాదారులకు సూచించాలని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నేరాలు కూడా కొత్త పుంతలు తొక్కుతున్నాయని, బ్యాంకు మేనేజర్లు, సిబ్బంది ఖాతాదారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. సైబర్ మోసగాళ్లు ప్రముఖ లోన్ సంస్థల పేర్లతో కాల్స్ చేసి లోన్స్ ఇస్తామంటూ మోసం చేస్తున్నారని, లోన్ మంజూరు కోసం ప్రాసెసింగ్ ఫీజు, జీఎస్టీ వంటి పేర్లతో డబ్బులు పంపాలని కోరుతూ ఖాతాదారులను మోసపరుస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాల పేరుతో మాయమాటలు చెప్పి డబ్బులు కాజేస్తున్నారని, నిజమైన ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పుడూ బ్యాంకు వివరాలు అడగరని గుర్తు పెట్టుకోవాలన్నారు. అలాగే, ప్రముఖ కంపెనీల పేర్లతో స్క్రాచ్ కార్డులు, ప్రత్యేక ఆఫర్లు ఉన్నాయని చెప్పి బ్యాంక్ వివరాలు తీసుకునే మోసాలు జరుగుతున్నాయన్నారు. అపరిచిత వ్యక్తులు లోన్ ఇస్తామంటే నమ్మకూడదని, లోన్స్ కోసం బ్యాంకులను మాత్రమే సంప్రదించాలన్నారు. ఎవరైనా డబ్బులు పంపించమని కోరితే వారిని సైబర్ మోసగాళు _గా భావించి అప్రమత్తంగా ఉండాలని, స్క్రాచ్ కార్డులు, ఆఫర్లకు సంబంధించిన వివరాలను అధికారిక వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా మాత్రమే ధృవీకరించాలన్నారు. సైబర్ మోసాలకు గురైతే %ష్ట్రిజూం://ఎఎవతీఎతీఱఎవ.స్త్రశీఙ.ఱఅ%/ వెబ్‌సైట్ లేదా 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, %ఔష్ట్రఝరాజూజూ, ఖీఱఎవఎశీశీన, ×అర్ఝుస్త్రతీఝఎ, ుఎశ్రీవస్త్రతీఝఎ% వంటి ప్లాట్‌ఫారమ్‌లలో తెలియని వ్యక్తుల నుంచి %ూూఖ/జుశజు% ఫైళ్లు వస్తే వాటిని డౌన్‌లోడ్ చేయరాదన్నారు. ఈ ఫైళ్లు మొబైల్‌లోని కాల్స్, మెసేజ్‌లను సైబర్ మోసగాళ్లకు ఫార్వర్డ్ చేయవచ్చు. %జుశజు% ఫైళ్లు బ్యాంకింగ్ వివరాలను దొంగిలించే అవకాశం ఉంది. అపరిచితుల నుంచి వచ్చిన లింక్‌లను క్లిక్ చేయకూడదు. థర్డ్ పార్టీ యాప్ స్టోర్లలోని అనధికార యాప్‌లను ఇన్‌స్టాల్ చేయరాదన్నారు వంటి ప్లాట్‌ఫారమ్‌లలో వచ్చే ప్రకటనలన్నీ నమ్మదగినవి కావని, తక్కువ ధరలకు వస్తువులు విక్రయిస్తున్నట్లు పేర్కొంటూ ముందుగా డబ్బులు తీసుకుని మోసం చేసే ఘటనలు జరుగుతున్నాయన్నారు. కాష్ ఆన్ డెలివరీ పెట్టిన వస్తువులు నకిలీ లేదా డ్యామేజ్డ్ వస్తాయి. రిఫండ్ కోరే నెపంతో బ్యాంక్ వివరాలు, %యూ% లాగేస్తున్నారన్నారు. నమ్మదగిన వెబ్‌సైట్‌ల నుంచే షాపింగ్ చేయాలని, గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చిన లింక్‌లను ఓపెన్ చేయకూడదని, డెబిట్ లేదా క్రెడిట్ కార్డు వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు.. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ సర్వయ్య, బయ్యారం సీఐ రవి, డోర్నకల్ సీఐ రాజేష్, బ్యాంకు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## హలో పద్మశాలి - చలో హైదరాబాద్ మహాసభను
# విజయవంతం చేయండి





# నేడే జాతీయ లోక్ అదాలత్

- జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ




**మహబూబాబాద్ టౌన్ మార్చి 7, నవభూమి:** దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా, శనివారం మహబూబాబాద్ జిల్లా కోర్టులో లోక్ అదాలత్ సమావేశాలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సురేష్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. సాధారణ న్యాయపద్ధతిలో వాటిని పరిష్కరించడం సాధ్యంకాదని, అందుకే జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకుని వివిధ రకాల కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రాజీపడగలిగే క్రిమినల్, సివిల్, భూ తగాదాలు, మోటార్ వాహన ప్రమాద కేసులు, వివాహ, కుటుంబ తగాదాలు, బ్యాంకు, చెక్ బౌన్స్, విద్యుత్, చిట్ ఫండ్స్, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, ట్రాఫిక్, ఈ-చలాన్ కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించేందుకు అవకాశం ఉందని ఆయన వివరించారు. కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టుల్లో తెలియజేసి రాజీ కుదుర్చుకుని ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, మహబూబాబాద్ సబ్ డివిజన్ ఎస్పీ తిరుపతిరావు, జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతికుమార్, స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు దేవేందర్, సర్వయ్య, రాజేష్, రవి కుమార్, కోర్ట్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



# సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ వసతుల కల్పనను పర్యవేక్షించిన జేసీ

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### మాజీ ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్7** వరంగల్ కూరగాయలు మార్కెట్ రోడ్డులోని వివేకానందకాలనీకి చెందిన పులి.నాగరాజు గౌడ్ అనారోగ్యంతో మరణించడంతో శుక్రవారం వారి నివాసానికి వెళ్లి ఆయన పార్థివదేహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తూ వారి పవిత్ర ఆత్మకుశాంతిచేకూరాలని ప్రార్థించారు.ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉద్యోగినుల ఆటల పోటీలు

### జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఫ్లోరెన్స్



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 7** మార్చ్8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల కాంప్లెక్స్ భవన సముదాయంలో జిల్లా మహిళా సాధికారిక కేంద్రం ఆధ్వర్యంలో మహిళ ఉద్యోగినిలకు మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్, లెమనెండ్ స్పూన్,రన్నింగ్ వంటి వివిధ ఆటల పోటీలు ఏర్పాటు చేసినట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఫ్లోరెన్స్ తెలిపారు.ఆటలు పోటీలే గాక వృత్తి రీత్యా వివిధ శాఖలలో ఉత్తమప్రతిభ కనబరిచిన మహిళ ఉద్యోగినిలకు ఈనెల10వ తేదీ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ తో బహుమతులు అందిస్తామన్నారు.

## అగ్నిప్రమాద బాధితుని కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణి

**మంగపేట, మార్చి 07(నవభూమి ):**శ్రీ లక్ష్మీనరసింహా దత్త సేన సేవా ట్రస్ట్ చైర్మన్ ఏడు నూతల ఈశ్వర్ చందు ఆదేశానుసారం ట్రస్ట్ మండల అధ్యక్షులు నూతుల కంటి ఈశ్వర్ చంద్ ఆధ్వర్యంలో తిమ్మంపేట గ్రామం ఎస్సీ నేతకాని కాలనీలో బుధవారం రోజున షార్ట్ సర్కిల్ వల్ల గోమాసు సమ్మయ్య (75) వారి ఇల్లు పూర్తిగా అగ్నికి దగ్ధం కావడంవల్ల వారు నిరాశ్రయులైన అయ్యారు..వారికి శ్రీ లక్ష్మీనరసింహా దత్త సేన సేవా ట్రస్ట్ నుండి 50 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గైడెన్సీ జై భీమ్ రామ్మోహన్, ట్రస్టు సభ్యులు సాంబయ్య, గౌరీ శంకర్, మరియు గ్రామస్తులు పూసల నర్సింగరావు, దీకొండ కాంతారావు ,దికొండ బాబు, దుర్గా నర్సింగరావు, సంతోష్, రాంబాబు ,శశి, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ ఉపాధ్యాయుడు లింగమల్ల శంకర్‌పై

# సస్పెండ్‌ను ఎత్తివేయాలి

- దళిత ఉపాధ్యాయురాలును కులం పేరుతో అవమానించి,వేధింపులకు గురిచేసిన
- ముగ్గురు ఉపాధ్యాయులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని,అరెస్ట్ చేయాలి
- ఉత్తర తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్



**కాటారం,మార్చి 7 నవభూమి ప్రతినిధి:** అకారణంగా సస్పెండ్ గురి అయిన పెద్దపల్లి జిల్లా నిట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూలు అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న లింగంపల్లి శంకర్ పై సస్పెండ్ ఎత్తివేసి యధా విధిగా విధుల్లోకి తీసుకోవాలని ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్ చేశాడు.జిల్లా కలెక్టర్ కు,జిల్లా విద్యాశాఖ అధికారికి విజ్ఞప్తి చేశారు.శనివారం రోజు కాటారం లో పత్రికా విలేకరుల సమావేశంలో ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ నిట్టూరు గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో,స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న,లింగమల్ల శంకర్,తన భార్య జ్యోతి అదే గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నారు అని అన్నారు.ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు జ్యోతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ఎస్ రోషన్ కుమార్,ఆర్.వినోద్,కే.సమ్మయ్యల ద్వారా వేధింపు లకు అవమానాలకు అవహేళనకు,గురవుతున్న తరుణంలో పెద్దపెల్లి పోలీస్ స్టేషన్లో,ముగ్గురు ఉపాధ్యాయులపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.అంతే కాకుండా వారిపై దళిత మహిళ ఉపాధ్యాయురాలని వేధింపులకు గురి చేస్తున్నందుకు,పెద్దపల్లి పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదయిందన్నారు.అది మనసులో పెట్టుకొని ఉపాధ్యాయురాలు జ్యోతి భర్త లింగమల్ల శంకర్ కు ఎలాంటి సంబంధం లేకపోయినా కుట్ర పూరితంగా వ్యవహరించిన ఉపాధ్యాయులు రోషన్ కుమార్,వినోద్, సమ్మయ్యలు లింగమల్ల శంకర్ అనే ఉపాధ్యాయుడు పాఠశాలలో గుడ్ మార్నింగ్ బదులు జై భీమ్ అనిపిస్తున్నాడని సంబంధంలేని విషయాన్ని రాద్ధాంతం చేశారని ఆరోపించారు.లింగమల్ల శంకర్ తన సతీమణి బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే లాంటి సామాజిక ఉద్యమ స్ఫూర్తి ప్రదాతల పుస్తకాలను ఉచితంగా అందజేయడం తప్పా అని అన్నారు.వారు ఎలాంటి తప్పు నేరం చేయ లేదన్నారు.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తమపై నమోదు అయిందని తెలుసుకున్న ముగ్గురు ఉపాధ్యాయులు అరెస్టు అయితామన్న భయంతో కౌంటర్ కేసు నమోదు చేయించాలని కుట్రపూరిత ఆలోచనతో లింగమల్ల శంకర్ కుల మతపరమైన ప్రస్తావన తీసుకొస్తున్నాడని తప్పుడు సమాచారాన్ని జిల్లా కలెక్టర్ కు,డీఈఓ కు పాఠశాల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల చేత పిర్యాదు ఇప్పించారన్నారు. దశాబ్ద కాలానికి పైగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న భార్య భర్తల పై ఏనాడు చిన్న ఆరోపణలు కూడా రాలేదని,నిట్టూరులో మాత్రం ఉపాధ్యాయులు తాము చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రుల చేత ధర్నాలు చేయించి కలెక్టర్ డీఈవోకు ఫిర్యాదు చేయిస్తున్నారని ఆరోపించారు.లింగమల్ల శంకర్ పై సస్పెండ్ ను ఎత్తి వేయించి యధావిధిగా విధుల్లోకి తీసుకోవాలని,అదే విధంగా ఎస్సీ ఎస్టీ,మహిళా టీచర్లు ఉద్యోగులు,అవసరాల కోసం శరీరాన్ని శీలాన్ని అమ్ముకుంటారని, అవమానపరిచి టీచర్ ను కులం పేరుతో దూషించిన ముగ్గురు ఉపాధ్యాయులపై ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినప్పటికీ ఇప్పటివరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని,తక్షణమే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని పోలీస్ అధికారులను కోరారు.పవిత్రమైన, ఉపాధ్యాయ వృత్తికే కళంకం తెచ్చే విధంగా వ్యవహరిస్తున్న,ముగ్గురు ఉపాధ్యాయులపై, నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యుల దృష్టికి,ఉన్నత విద్యాశాఖ అధికారుల దృష్టికి, తీసుకువెళ్తామన్నారు. ఉపాధ్యాయులపై చర్య తీసుకొని లింగమల్ల శంకర్ ని విధుల్లోకి తీసు కోవాలని లేని యెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని పీక కిరణ్ డిమాండ్ చేశారు.

### హలో పద్మశాలి - చలో హైదరాబాద్ మహాసభను

# విజయవంతం చేయండి

- పద్మశాలి సంఘం రాష్ట్ర మహాసభకు జయశంకర్ భూపాలపల్లి నుండి అధిక సంఖ్యలో పద్మశాలీలు హాజరు కావాలి
- జయశంకర్ భూపాలపల్లి పద్మశాలి సంఘం అధ్యక్షులు గోనే భాస్కర్

**భూపాలపల్లి,మార్చి 7 నవభూమి ప్రతినిధి:** హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో మార్చి నెల తొమ్మిదవ తేదీ ఆదివారం రోజున జరిగే 17 వ అఖిల భారత పద్మశాలి సంఘం మహాసభ,ఎనిమిదవ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి అధిక సంఖ్యలో పద్మశాలీలు హాజరై పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు గోనె భాస్కర్ కోరారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని రెడ్డి కాలనీ మంజునాథ టెక్స్ టైల్స్ వద్ద హలో పద్మశాలి చలో హైదరాబాద్ అనే పోస్టర్ని జిల్లా అధ్యక్షులు గోనె భాస్కర్ ఆధ్వర్యంలో పద్మశాలి జిల్లా నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ హక్కుల సాధనకు పద్మశాలీ లంతా ఏకతాటిపైకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలుపుతూ,రాష్ట్రంలో చేనేత కార్మికులు ఎదుర్కొనే సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకురావడం జరుగు తుందని అన్నారు.ఈ సభకి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరు కావడం జరుగుతుందని తెలిపారు.కావున ఈ బహిరంగ సభకి జిల్లాలోని అన్ని మండలాల నుండి పద్మశాలీలు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా నాయకులు షేర్ కుమార్, భీమనాథుని సత్యనారాయణ,క్యాతం సతీష్ కుమార్ పాసిగంటి శ్రీనివాస్,కొండబత్తుని మార్కండేయ,పల్నాటి రవీందర్,రాచర్లచంద్రమౌళి, గుండేటి శ్రీనివాస్,పెనుమల్ల రమేష్,కుసుమ చంద్రశేఖర్,కోడలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కాట్రపల్లి అసర్ ఖానా పనులు ప్రారంభించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 7 (నవభూమి):** రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో.స్థానిక ముస్లిం లు, గ్రామ పెద్దల వినతి మేరకు, ఇటీవల ఇచ్చిన హామీ మేరకు పిరమ్మల మజీద్ (ఆసర్ ఖానా) ఎస్ ఆర్ ఆర్ ఆధ్వర్యంలో నిర్మాణం చేపడుతున్న సందర్భంగా, ఈ రోజు స్థానిక ముస్లింలతో పనులను ప్రారంభించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబి పరుపటి శ్రీనివాస్ రెడ్డి అసర్ ఖానా పనులను సాధ్యమైనంతవరకు వేగంగా జరపాలని తన బృందానికి తెలియజేయడం జరిగింది ఎట్టి పరిస్థితులలో జాప్యం జరగకూడదని శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలను జారీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో మస్జీద్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు చిట్యాల రామచంద్రం కుటుంబాన్నిపరామర్శించినఅదనపుకలెక్టర్

## జిల్లా అదనపు (కలెక్టర్ స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్



**పాలకుర్తి నవభూమి మార్చ్ 7** మృతుడు చిట్యాల రామచంద్రం కుటుంబాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్ శుక్రవారం కలసి పరామర్శించారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, చరిత్రలో పేరుగాంచిన చాకలిఐలమ్మమనవడు,మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం గురువారం రాత్రి మరణించారు.ఈవిషయాన్ని తెలుసుకొని జిల్లాకలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్తో కలసి ఘనపూర్ (స్టేషన్)ఆర్డీఓ వెంకన్న,పాలకుర్తి తహసీల్దార్ శ్రీనివాస్లు పాలకుర్తిలో నివాసం ఉంటున్న మృతుడు రా%శీ%చద్రం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం తరపున అంత్య క్రియలకు రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

- రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో పరిశుభ్రతా చర్యలు చేపట్టాలి
- వంట సరకుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి
- విద్యార్థులు ఉన్నత విలువలతో లక్ష్యాలను సాధించాలి
- మండల స్పెషల్ అధికారులు



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్7** జిల్లాలోని పలు మ%శీ%డల కేంద్రాల్లోని రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాల్లో మధ్యాహ్న భోజన పథకంపై మండలాల ప్రత్యేకఅధికారులు,తహసీల్దార్లు,ఎంపిడివోలు, క్లస్టర్, నోడల్ అధికారులు శుక్రవారం పర్యవేక్షించారు.జిల్లాలో మెనూ ప్రకారం ప్రతిరోజూ రెసిడెన్షియల్ పాఠశాలలు/వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించే విధంగా మండల ప్రత్యేక అధికారులు,తహసీల్దార్లు, ఎంపిడిఓలు, క్లస్టర్, నోడల్ అధికారులు ప్రతి శుక్రవారం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారని తెలిపారు ఈసందర్భంగా జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేకఅధికారులు,తహసీల్దార్లు, ఎంపిడిఓలు, క్లస్టర్,నోడల్ అధికారులు రెసిడెన్షియల్ పాఠశాలలు,వసతి గృహాలను సందర్శించి,తనిఖీ చేయాలని కలెక్టర్ సూచి%శీ%చిన ఆదేశాల మేరకు జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, క్లస్టర్, నోడల్ అధికారులు బచ్చన్నపేట మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను,తరిగొప్పుల మండలంలోని ఎస్టీ వసతిగృహాన్ని,కేజీబీవీ పాఠశాలలతో పాటు జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాలను సంబంధిత అధికారులు సందర్శించి, తనిఖీలు నిర్వహించారు.ఈ నేపథ్యంలో పాఠశాలల్లోని వంట గదిని పరిశీలించి, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంట పాత్రలను వేడి నీటిలో శుభ్రపరచాలన్నారు.అలాగే వంట సరకులను నిల్వ చేసే గదిని తనిఖీ చేసి, పప్పులను,వంట నూనె,బియ్యాన్ని, కూర గాయలు,ఆకుకూరలు, తదితరాల్లోనాణ్యతా ప్రమాణాలుతప్పనిసరిగాపాటించాలన్నారు. పుచ్చులు, పురుగులు లేని కూరగాయలు, ఆకుకూరలు వండాలని, ఎక్కువ కాలం వరకు నిల్వ చేసిన పప్పులను, గుడ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించరాదని, గడువు తీరిపోయిన పాలను, తదితర వాటిని సరిచూసుకుని తిరిగి పంపించాలని సిబ్బందికిసూచించారు.అలాగేపాఠశాలల్లోని మరుగుదొడ్లు,మూత్రశాలలు,ప్రయోగశాలల తరగతిగదులను తనిఖీచేసి,నిత్యం పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు.అలాగే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ క్రమంలో విద్యార్థుల హాజరు రిజిస్టర్, సరకుల నిల్వ రిజిస్టర్, వార్డెన్స్ హాజరు రిజిస్టర్, తదితరాలను తనిఖీ చేసి, ఈ రిజిస్టర్లలో వివరాలను సరైన విధంగా నమోదు చేయాలని, వాటిని సక్రమంగా నిర్వహించాలని సూచించారు.అదే విధంగా విద్యార్థులతో మమేకమై మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించి, చక్కగా చదువుకొని ఉన్నత విలువలతో తమ లక్ష్యాలను సాధించాలని జిల్లాలోని పలు మండల ప్రత్యేక అధికారులు తెలిపారు.

## మండల ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఉన్న

# కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలి

- మండల సామాజిక కార్యకర్త గంధం రాజేష్



**మహాముత్తారం మార్చి7 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఉన్న కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలని మండల సామాజిక కార్యకర్త గంధం రాజేష్ ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఇదివరకే మండల ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని తెలియజేసినప్పటికీ స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ చెట్లను తొలగించాలని ఇదివరకే ఆదేశాలు జారీ చేసినప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. కోనో కార్పస్ చెట్ల వలన అనారోగ్య సమస్యలు జ్వరం, జలుబు, దగ్గు, తుమ్ములు ముఖ్యంగా శ్వాస కోశ వ్యాధులు వచ్చి రోగాల పాలవుతారని పర్యావరణ శాస్త్రవేత్తలు ప్రభుత్వానికి నివేదిక అందించారన్నారు. అనంతరం ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ చెట్లను తొలగించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారన్నారు.



మొన్నటికి మొన్న భూపాలపల్లి పట్టణ కేంద్రంలో రోడ్డు డివైడర్ మధ్యలో ఉన్న కోనోకార్పస్ చెట్లను తొలగించి ఇతర మొక్కలు నాటడం జరిగిందని పక్కనే ఉన్న మన మహాముత్తారం మండలంలో ఎందుకు తొలగిస్తే లేరో, ఎందుకు వాటిని పెంచుతున్నారో అర్థమవుతలేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల కార్యాలయాల చుట్టూ ఉన్న కోనోకార్పస్ చెట్లను తొలగించి వాటి స్థానంలో ఇతర మొక్కలను నాటాలని రాజేష్ విజ్ఞప్తి చేశారు.

# సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ వసతులను పర్యవేక్షించిన జేసి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్

**పాలకుర్తి నవభూమి మార్చ్ 7** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలును జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి వసతుల కల్పనను పర్యవేక్షిం చారు.ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,నీటి యొక్క వృధాను అరి కట్టాలని, పాఠశాల ఆవరణ ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని నిర్వహణ అధికారులను ఆదేశించారు.వంటగదిని సందర్శించి పరిశీలించారు.పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని,. విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలన్నారు.అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు.పాఠశాల మరమ్మత్తులను త్వరితగతిన పూర్తి చేసి సత్వరమే నివేదిక అందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.అదనపు కలెక్టరు వెంట ఆర్డిఓ వెంకన్న ఎంపీడీవో రాములు కళాశాల ప్రిన్సిపాల్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు .



# సైనిక్ స్కూల్ తరహాలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ - విద్య, క్రీడలకు ప్రాధాన్యం

**:మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**



**మహబూబాబాద్ టౌన్ మార్చ్ 07, నవభూమి:** తెలంగాణ పోలీసు కుటుంబాల పిల్లల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ (%ళూూ%) కు సంబంధించిన వెబ్‌సైట్ %ళిష్ట్రజూం://ఎఅజూంఎష్ట్రశీశీశ్రీ.అఅరి(ష్ట్రజూం://ఎఅజూంఎష్ట్రశీశీశ్రీ.అఅ%) ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో విడుదల చేశారు. వెబ్‌సైట్‌తో పాటు స్కూల్‌కు సంబంధించిన సమగ్ర సమాచారంతో కూడిన బ్రోచర్‌ను కూడా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, ఎస్.బి ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి, ఆర్.ఐలు సోములు, భాస్కర్, ఐటీ సెల్ ఎస్.ఐ అరుణ్, సిబ్బంది శ్రీధర్, రవి పాల్గొన్నారు.2025-26 విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లలో పోలీస్ అమరుల కుటుంబాల పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఎస్పీ తెలిపారు. అలాగే, పోలీస్ కుటుంబాలకు, సాధారణ పిల్లలకు స్కూల్‌లో ప్రవేశాలు కల్పిస్తారు.సైనిక్ స్కూల్ తరహాలో ఏర్పాటు చేసిన ఈ స్కూల్ దేశానికి ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందని, విద్యార్థులను ఉత్తమ పోలీస్ అధికారులు, నాయకులుగా తీర్చిదిద్దే విధంగా ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు.ఈ స్కూల్‌లో విద్యా విధానంలో కొత్త ఒరవడిని అవలంభించడం, విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రత్యేక దృష్టి సారించడం ప్రధాన లక్ష్యంగా ఉంటుందని ఎస్పీ వివరించారు.

# మంత్రి శ్రీధర్ బాబు చొరవతో బోర్లు మంజూరు

**కాటారం,మార్చి 7 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మేడిపల్లి గ్రామ పంచాయతీ లో గల మేడిపల్లి, బస్వాపూర్ గ్రామాల్లో నీటి ఎద్దడి ఉన్న వాడలలో శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చొరవతో జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ (డిఎంఎఫ్టీ) నిధులతో రెండు బోర్లను వేయించి గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.గత కొద్ది రోజులుగా నీటి సమస్యతో కొట్టు మిత్తాడుతున్న గ్రామ ప్రజలు ఈ బోర్లు వేయడంతో హర్షం వ్యక్తం చేశారు.స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తల ద్వారా సమస్యను మంత్రి శ్రీధర్ బాబు కు చేర వేయడంతో వెనువెంటనే స్పందించిన మంత్రి డిఎంఎఫ్టీ నిధులతో బోర్లను మంజూరు చేయించి వేయించడంతో ఆయా గ్రామాల ప్రజలు స్థానిక నాయకులకు,మంత్రి శ్రీధర్ బాబు కు ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## దాట్ల హైస్కూల్‌లో ఘనంగా

# అంతర్జాతీయ మహిళ దినోత్సవం





**దంతాలపల్లి మార్చి 7 నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్ల లో ముందస్తుగా శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంగరంగ వైభోగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ మహిళలు తమ హక్కులు, ఎనిమిది గంటల పని, సమాన పనికి సమాన వేతనం కోసం పోరాడి తమ హక్కులు సాధించిన సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం లేదా అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. రక్తపు ముద్దకు ప్రాణం పోసి మనకు రూపం ఇచ్చి, ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి మనకు గొప్ప జీవితం ఇచ్చి నందుకు అమ్మకు ఎప్పుడు ఋణ పడి ఉండాలని, ఆడవాళ్ళైనా అమ్మమ్మ, నానమ్మ అక్క, చెల్లి, భార్య కూతురు ఎవరైనా...వారిని గౌరవించాలని వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయులు స్వప్న, రోషిణి, మాధవి, గ్రామపంచాయితీ సిబ్బంది, స్కావేంజర్లు, వంట సిబ్బందిని పాఠశాల హెచ్ ఎం, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, రమేష్, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయి కుమార్, యాక స్వామి కారోబార్, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొని విజయవంతం చేసారు.

## వీరనారి చాకలి ఐలమ్మ మనువడు చిట్యాల రామచంద్రం

# భౌతిక దేహానికి నివాలర్పించిన మాజీమంత్రి

◆ **బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**


**పాలకుర్తి నవభూమి మార్చి 07** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనవడు, పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం రోజున మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆయన పార్థీవ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి,బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతుని కుటుంబ సభ్యులు మనోధైర్యం కోల్పోవద్దని భరోసా కల్పించారు.అనంతరం మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ..ఒక విప్లవ యోధున్ని కోల్పోయామని, ఐలమ్మ స్ఫూర్తితో బలహీన వర్గాల హక్కుల కోసం రామచంద్రం ఎనలేని పోరాటాలు చేశారని, 1981నుండి 2001 వరకు 21సం.రాల పాటు పాలకుర్తి గ్రామ పంచాయతీ సర్పంచిగా పనిచేసి, నిరుపేదల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడ్డారని,పాలకుర్తి అభివృద్ధిలో ఆయన కృషి ఎంతో ఉందని కొనియాడారు. రామచంద్రం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, అతడు చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన విగ్రహాన్ని కూడా పాలకుర్తిలో ఏర్పాటు చేయాలని కోరారు. ఐలమ్మ వారసుడు రామచంద్రం అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో జరిపించాలని, ప్రభుత్వ లాంఛనాలతో జరిపేలా చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, జనగామ కలెక్టర్ తో మాట్లాడతానాని



చెప్పారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్, పట్టణ అధ్యక్షులు కడుదుల కర్ణాకర్ రెడ్డి, జిల్లా నాయకులు బానోత్ మహేందర్ నాయక్, కమ్మగాని నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

# పులి సంచారం అంటూ వార్తలు.. నిర్ధారించని అధికారులు

**జయశంకర్ భూపాలపల్లి, నవభూమి :** వామ్మో.. పులి సంచరిస్తోందంటూ జిల్లాలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఎక్కడిదో వీడియో తెలియదుకానీ సోషల్ మీడియాలో మాత్రం వైరల్ అవుతోంది. గోరుగత్తుపల్లి శివారులోని బొక్కిచెరువు సమీపంలో చిరుత పులి సంచరిస్తుందని పుకార్లు జోరుందుకున్నాయి. మొక్కజొన్న చేను వద్ద చిరుత పులి తిరుగుతున్న వీడియోను ఓ మహిళ రికార్డు చేసిందంటూ సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. అయితే అధికారులు మాత్రం పులి పాదముద్రలు గుర్తించాకే క్లారిటీ ఇస్తామని చెబుతున్నారు. స్థానికులు మాత్రం చిరుత పులి వార్తలపై ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా చిరుత సంచారం వార్త జిల్లాలో తీవ్రం భయాందోళనకు గురిచేస్తోంది.యితే జిల్లాలో గత 15 రోజులుగా పులి సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. అయితే ఓ చోట కనిపించిందంటూ అటవీ అధికారులకు సమాచారం అందడం, వారు అక్కడకు చేరుకుని పాదముద్రలు గుర్తించే లోగా వేరే ప్రదేశానికి వెళ్లిపోవడం జరుగుతూ వస్తోంది. గత పది రోజులుగా ఇదే పరిస్థితి నెలకొంది జిల్లాలో. ఈ క్రమంలో గోరుగత్తుపల్లికి సంబంధించిన ఓ వీడియో మాత్రం సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్‌గా మారింది. ఆ గ్రామానికి చెందిన ఓ మహిళా రైతు ఈ వీడియోను చిత్రీకరించినట్లు చెబుతున్నారు. మొక్కజొన్న చేను గట్టుపై నుంచి చిరుత వెళ్తున్న దృశ్యాలు ఆ వీడియోలో కనిపిస్తున్నాయి. అయితే ఈ వీడియోను చూసిన అటవీ శాఖ అధికారులు మాత్రం.. పులి సంచారాన్ని ఇంకా ధృవీకరించలేదు. ఆ ప్రాంతానికి వెళ్లి అక్కడ పులి పాదముద్రలు గుర్తించాకే నిర్ధారిస్తామని ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు. అయితే వీడియో తమ ఊరిదే అని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ విషయాన్ని స్థానికులు కన్ఫామ్ చేస్తున్నప్పటికీ అటవీ శాఖ అధికారులు మాత్రం నిర్ధారించడం లేదు.



## గుగులోత్ సోమన్నను పరామర్శించిన - కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి మార్చి 7 (నవభూమి ):**రాయపర్తి మండలం,జింకురామ్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ సోమన్న మందు తాగి చికిత్స అనంతరం,ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా,వారిని పరామర్శించి,కుటుంబ సభ్యులను అడిగి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నామాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి తొర్రూర్ బ్లాక్ అద్యక్షులు జాటోత్ హమ్య నాయక్ రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టిఎం కృష్ణమాచార్యులుమండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్మండల ఎస్టి సేల్ అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్ మండల ముఖ్య నాయకులు:- చెవ్వ కాశీనాథం,గిరి గాని రాజు, గుగులోతు యాకుబ్,గుగులోతు శ్రీనివాస్,గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు గుగులోత్ శ్రీను యూత్ అధ్యక్షుడు,గూగులోతు ప్రశాంత్లి,నాయకులు గూగులోతు మోహన్,గూగులోతు మహేందర్.పాల్గొన్నారు .

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి మార్చి 7 (నవభూమి):** రాయపర్తి మండలం,జింకురామ్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గుగులోత్ నంక్కు ఆనారోగ్యంతో బాధపడుతు మరణించగా,వారి పార్థివ దేహాన్ని సందర్శించి,పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన.మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డితొర్రూర్ బ్లాక్ అద్యక్షులు జాటోత్ హమ్య నాయక్,రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టిఎం కృష్ణమాచార్యులు,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,మండల ఎస్టి సేల్ అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్ మండల ముఖ్య నాయకులు:చెవ్వ కాశీనాథం,గిరి గాని రాజు, గుగులోతు యాకుబ్,గుగులోతు శ్రీనివాస్,గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు గుగులోత్ శ్రీను యూత్ అధ్యక్షుడు, గూగులోతు ప్రశాంత్,నాయకులు గూగులోతు మోహన్,గూగులోతు మహేందర్ పాల్గొన్నారు.

## కేజిబివిలో ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలు

**కాటారం,మార్చి 7 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం లోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం లో ముందస్తుగా శనివారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపాల్ చల్ల సునిత ఆద్వర్యంలో ఉపాద్యాయులు,విద్యార్థులు కలిసి కేక్ కట్ చేసి,స్వీట్ల పంపిణీ చేసుకుని సంబరాలు చేసుకున్నారు.విద్యార్థులు ఆట పాటలతో సందడి చేసారు.మహిళా దినోత్సవం సందర్భంగా పలు ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ ప్రిన్సిపల్ చల్ల సునిత తో పాటుగా ఉపాద్యాయురాలు విజయ,సరిత, అరుణ,సుజాత,మనిమాల,రాజమణి, స్వప్న,శిరీష,కవిత,శ్రీలత,లక్ష్మీ,నళిని,రమ్య,మణిమాల,పిఈటి రాజేశ్వరి, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



## భూపాలపల్లి బస్ డిపో మేనేజర్ గారికి వినతి పత్రం అందజేత



**మహాముత్తారం మార్చి 7 నవ భూమి:** మారుమూల మండలం మహాముత్తారంకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని మండల సామాజిక కార్యకర్త గంధం రాజేష్ భూపాలపల్లి బస్సు డిపో మేనేజర్ గారికి వినతి పత్రం అందజేశారు. ఇది జిల్లా కేంద్రానికి 27 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది కానీ ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహముత్తారం నుండి నిత్యవసర సరుకుల కోసం అటు భూపాలపల్లి ఇటు కాటారం ప్రైవేటు వాహనాల్లో డబ్బులు ఖర్చు పెట్టుకుని వెళ్తున్నారని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణాన్ని మహాముత్తారం మహిళలు బస్సు సౌకర్యం లేక కోల్పోతున్నారన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుండీ మండల ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల విషయంలో వచ్చే ప్రజలు ప్రైవేట్ వాహనాలలో డబ్బులు ఖర్చు పెట్టుకుని మండలానికి వస్తున్నారని, ప్రజా రవాణా సౌకర్యాలను మెగుపరచాలని ఆర్టీసీ బస్సు మహాముత్తారం నడిపించాలని డిపో మేనేజర్ గారికి ఆయన తెలియజేశారు.

## మహిళ సాధికారత సాధ్యమే అని నిరూపించిన -ఎండి గౌసియా బేగం( ప్రైవేట్ ఉపాధ్యాయునిరాలు)




**రాయపర్తి మార్చి 7 (నవభూమి ):**రాయపర్తి మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ గౌసియా బేగం 60 సంవత్సరాలు వయస్సులో కూడా తనకిష్టమైన ఉపాధ్యాయ వృత్తిలో సేవలు అందించడం జరుగుతుంది. చిన్నప్పటినుండి చదువుకోవాలని ఆశయం ఉన్నప్పటికీ చిన్నతనములు తల్లిదండ్రుల కుటుంబ రీత్యా వివాహం చేసినప్పటికీ భర్త ఎండి సాదిక్ (రిటైర్డ్ టీచర్) ప్రోత్సాహంతో దృఢ సంకల్పంతో విద్యను ఇంటి వద్ద పూర్తి చేసి బీఏ బీఈడీని పూర్తిచేసి కుమారులు తన ఎత్తు అయినా కూడా పోటీ పరీక్షలకు డీఎస్సీ 2008లో తన కుమారుడితో పాటు ఎస్సే హిందీ ప్రయత్నించగా కొద్ది మార్పుల తేడాతో ఉద్యోగం రాకపోయినప్పటికీ కూడా సంకల్ప సాధికారత కోసం ఆగకుండా పోటీ పటిమను పాటిస్తూ ఎంతోమంది విద్యార్థులకు గమ్యాన్ని చేర్చడానికి కృషి చేస్తూ తన కుమారులలో ఒకరికి పోలీసు ఉద్యోగం మరియు కూతురు కొడుకులను ఉన్నత చదువులు చదివించి మంచి జీవితాన్ని చూపించి దానితోపాటు తన ఆశయాన్ని విద్యార్థుల విజయాలను చూస్తూ వయస్సు ప్రభుత్వ ఉద్యోగానికి మించిపోయినప్పటికీ కూడా ఇంటి వద్ద ఉండకుండా తనకంటూ కొంతమంది విద్యార్థులు ఉండాలని వారికి సేవనందించాలని భావి సమాజాన్ని నిర్మించాలని పట్టుదలతో స్త్రీ సాధికారిక కు ఆటంకం ఏది కాదు అని నిరూపించిన ఎండి గౌసియా బేగం ను తన భర్త మరియు తన కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.

## రామాలయంలో అభివృద్ధి పనులు



**రాయపర్తి-నవభూమి:** మండలం మైలారం గ్రామంలఇటీవల గ్రామస్తులకు హామీ ఇచ్చిన మేరకు రామాలయం లో గ్రౌండ్ లో సీసీ బెడ్పనులను తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపిస్తున్న.ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి మైలారం గ్రామస్తులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి ఉన్న ఊరు మీద ఉన్న గౌరవం పెరిగిన ఊరిలో ఆలయం మీద ఉన్న ప్రేమను చూసి అందరూ అభినందిస్తున్నారు సీసీ పనులను పరిశీలించిన రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, పాల్గొన్నారు.

## కామ్రేడ్ చిట్యాల రామచంద్రం పార్థివ దేహానికి నివాళులు అర్పించిన రాపాక

### బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్



**పాలకుర్తి నవభూమి మార్చి 07** జనగామ జిల్లా పాలకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ చిట్యాల ఐలమ్మ మనుమడు చిట్యాల రామచంద్రం గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మరణించగా,విషయం తెలుసుకుని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, చిట్యాల రామచంద్రం పార్థివ దేహానికి శుక్రవారం పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఓబీసీ సెల్ రాష్ట్ర నాయకులు పులి గణేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, మండల యూత్ అధ్యక్షులు మాదాసు హరీష్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్, నాయకులు పోగు శ్రీనివాస్, భూమ రంగయ్య, సలేంద్ర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**కాటారం,మార్చి 7 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో శనివారం రోజున సాయంత్రం మంథని నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పలు వివాహ శుభ కార్యాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.మండల కేంద్రంలోని గారెపల్లి లోని గొల్లవాడలో తోట్ల ఒదమ్మ - బాపు దంపతుల కుమారుడు శంకర్ యాదవ్ - లహరి ల వివాహ రిసెప్షన్ లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేశాడు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తో పాటుగా కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్,జిల్లా యువ నాయకుడు జక్కు రాకేష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీ లక్ష్మీ చౌదరి,తోట సతీష్,మానేం శ్రీనివాస్,పంతకాని సదువలి,ఆడువాల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## మామునూరు ఎయిర్‌పోర్టు వద్ద ఉద్రిక్తత

**వరంగల్, నవభూమి :** మామునూరు ఎయిర్‌పోర్టు వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఎయిర్ పోర్ట్‌కు భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని అన్నదాతలు మంగళవారం ఉదయం నిరసనకు దిగారు. నక్కలపల్లి రోడ్డు తీసేయవద్దని డిమాండ్ చేస్తున్నారు. తమకు రోడ్డు మార్గం చూపాలని ఆందోళనకు దిగారు రైతులు. ఆందోళనలో భారీగా మహిళలు పాల్గొన్నారు. సమాచారం అందిన వెంటనే మామూనూరు ఎయిర్‌పోర్టు వద్దకు భారీగా పోలీసులు మోహరించారు. మామునూరు ఎయిర్‌పోర్టు రావడం సంతోషకరమే అయినా భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మాములూరుకు సమీపంలో ఉన్న గవిచర్ల క్రాస్ రోడ్డు మీదుగా నక్కలపల్లి, గుంటూరుపల్లి, నెక్కొండ వెళ్లే ప్రధాన రహదారి మొత్తం ఎయిర్‌పోర్టులో కలిసిపోతుంది. రహదారి మూసివేస్తుండటంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నక్కలపల్లి ప్రధాన రహదారిపై రైతులు ఆందోళనకు దిగారు.